# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 20, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు


## స్టెప్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు-2024

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** కమీషనర్, యువజన సర్వీసుల శాఖ, విజయవాడ జిల్లా కలెక్టర్, వై.యస్.ఆర్. జిల్లా వారి ఆదేశాల మేరకు గురువారం కడప నగరం నందలి స్పిరిట్స్ డిగ్రీ కళాశాల నందు "జిల్లా స్థాయి యువజనోత్సవాలు-2024" నిర్వహిం చడమైనదని స్టెప్, ముఖ్య కార్యనిర్వ హణాధికారి, సి. సాయి గ్రేస్ తెలియజేసారు అలాగే స్టెప్ సి.ఇ.ఓ మాట్లాడుతూ, ఈ యువజోత్సవాలు స్వామి వివేకానం దుని జన్మదినం జనవరి 12ని పురస్కరించుకొని జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలలో జరుగుతాయని తెలిపారు. ఈ యువజనోత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన డా. జి. విశ్వనాధ కుమార్ మాట్లాడు తూ, ఈ యువజనోత్సవాలలో యువత -5లో

## అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో

# భగ్గుమన్న వర్గ విభేదాలు

### రచ్చకెక్కి..రోడ్డున పడ్డ రాజంపేట రాజకీయం - సుగవాసి వర్సెస్ చమర్తి అనుచరుల మధ్య తీవ్ర వాగ్వివాదం

### గందరగోళానికి గురైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

**విశాలాంధ్ర బ్యూరో- కడప:** రాష్ట్ర రాజకీయాలనే శాసించే రాజంపేటలో ఒక్కసారిగా వర్గ వేదాలు తారాస్థాయికి చేరి పార్టీ ప్రతిష్టత ఒక్కసారిగా రోడ్డుపై పడిందని చెప్పడంలో సందేహం లేదు. ఇందుకు నిదర్శనమే గురువారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుతో పాటు అనుచరులు, నియోజకవర్గ ఇన్చార్జి సుగవాసి బాల సుబ్రమణ్యంతో పాటు అనుచరుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం చోటు చేసుకుంది. ముందుగా అన్నా క్యాంటీన్ వద్దకు సుగవాసి బాలసుబ్రమణ్యం తన అనుచరులతో హాజరయ్యారు. మరి కొంతసేపటికి పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు కూడా తన అను చరులతో హాజరయ్యారు. తొలుత అన్నా క్యాంటీన్ ను సుగవాసి బాల సుబ్రమణ్యం రిబ్బన్ కట్ చేశారు. అటు పక్కనే జగన్మోహన్ రాజు కూడా అక్కడే ఉండడంతో ఇరు వర్గాలవారు ఒకరిపై ఒకరు పడడంతో వాగ్వివాదం మొదలైంది. ఈ ఘటనలో సుగవాసి బాల సుబ్రమణ్యం చేతికి గాయమైంది. సుమారు గంటపాటు ఇరు వర్గాల మధ్య తీవ్ర మాటల యుద్ధం జరిగింది. ఈ సంఘటనలో రెండు వర్గాలు వారు పోటాపోటీగా దేనికైనా సిద్ధం అన్నట్లుగా వ్యవహరించారు. పట్టణ సిఐ ఎల్లంరాజు, ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఇరు వర్గాల వారిని బయటకు పంపించే ప్రయత్నం చేశారు. ఎంతో ఉత్సాహంగా అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి వచ్చిన పట్టణ ప్రజలు కొంతసేపు భయాందోళనకు గురి అయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పునః ప్రారంభిస్తున్నారు. అయితే రాజంపేటలో జరిగిన ఈ సంఘటనపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు, అభిమానులు కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారు.

స్వర్ణాంధ్రా-2047కు..

## ప్రణాళికలు రూపొందించండి

### కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**విశాలాంధ్ర-రాయచోటి:** వ్యవసాయ అనుబంధ, పరిశ్రమలు, విద్య, వైద్య తదితర రంగాల్లో 15 శాతం వృద్ధిరేటు సాధించేలా స్వర్ణాంధ్రా-2047 లక్ష్య సాధనకు జిల్లా,మండల స్థాయి ప్రణాళికల ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరభ్ కుమార్ ప్రసాద్ స్వర్ణాంధ్రా ఏ 2047 జిల్లా,మండల స్థాయి ప్రణాళికల రూపకల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్రా ఏ2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లా, మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.15 శాతం వృద్ధిరేటు సాధించేలా ఈ ప్రణాళికలు ఉండాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య విధానం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యాలు,సంక్షేమం తదితర శాఖల్లో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా, మరింత అభివృద్ధి సాధించే ప్రణాళికలు ఉండాలన్నారు. మన జిల్లాలో అరటి, బొప్పాయి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, మార్కెటింగ్ అవకాశాలు పెంపొందించడం, తదితర -5లో

# ఆగని దందా

మరమ్మత్తుల పేరిట స్వాహా

పురపాలికలో డీజల్‌చోరులు

పూర్వపు పనులపై ఫిర్యాదు

ఎమ్మెల్యే'ఆది' దృష్టిసారిస్తే ఫలితం

**విశాలాంధ్ర-యర్రగుంట్ల:** జమ్మలమడుగు అసెంబ్లీనియోజకవర్గ పరిధిలోని ఓపురపాలిక లో నిర్వహనపేరిట అందినకాడికి నిధులనుస్వాహా చేస్తున్న ఉదంతం ప్రభుత్వంమారినప్పటికీ కొనసాగుతుండడం చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా పారిశుధ్యవాహనాల మరమ్మత్తులు, నిర్వహణ, విడిభాగాల కొనుగోళ్లు, నీటి సరఫరాకు ఉద్దేశించిన మోటార్ల రిపేర్లు, పైపులలీకేజీ మరమ్మత్తుపనులు, విడి పరికరాల కొనుగోళ్లు వంటి కీలక అంశాల్లో పురపాలిక అధికారులు కొందరు ప్రతినెలా యదావిధిగా నకిలీ బిల్లులు సమర్పించి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నట్లుఆరోపణలు ఉన్న విషయం విదితమే. సదరు పురపాలిక ఉన్నతాధికారి గతంలోపని చేసిన నాటినుండి నేటి వరకు ఈతంతు కొనసాగుతున్నట్లు సమాచారం. గత అధికారి నిబంధనలకు విరుద్ధంగా అత్యవసర నిధులను సైతం అడ్డగోలుగా ఖర్చుచేసిన విధానం అప్పట్లో పట్టణ ప్రజలతో పాటు రాజకీయ పార్టీల శ్రేణులకు ఆశ్చర్యం కలిగించింది. సదరు అధికారి అంతాతానేఅన్నట్లుగా వ్యవహరించి ప్రజాధనాన్ని కొల్లగొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో వందరోజులక్రితం కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటికీ పాతతరహాలోనే ప్రస్తుతం కూడా నిధులస్వాహాపర్వం కొనసాగుతున్నట్లు -5లో

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - కడప : కడప అర్బన్ రామరాజు పల్లి-1 సచివాల య పరిధిలోగల అల్లూరి సీతా రామరాజు నగర్ లో ఉన్నటువంటి చెంచు కాలనీలో జరుగుతున్న మెడికల్ క్యాంపు ను సందర్శించి అక్కడ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత , వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధి నిరోధక టీకాల యొక్క ఆవశ్యకత , గర్భవతి కాలంలో తీసుకోవల సిన జాగ్రత్తలు, కుటుంబ నియంత్రణ పద్ధతులు, దోమల ద్వారా వచ్చే వ్యాధులను గురించి, వారానికి ఒక రోజు ఫ్రైడే డ్రై డే పాటించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మనోరమ సహాయక మలేరియా అధికారి వెంకట్ రెడ్డి, యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నికిత, సబ్ యూనిట్ ఆఫీసర్స్ నాగలక్ష్మి రెడ్డి, యం. వి. వి ప్రసాద్, సూపర్వైజర్స్ మహబూబ్ బాషా, మాధవి లత, ఆరోగ్య కార్యకర్తలు సానిటేషన్ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలన

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మ లమడుగు పట్టణంలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్ రిజిస్ట్రే షన్ పత్రాలను పరిశీలించడం జరుగు తుందని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. పి.శాంతికళ పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ తాతిరెడ్డి రామలింగారెడ్డి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ను సందర్శించి సర్టిఫికెట్లను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. శాంతికళ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు తప్పక రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలన్నారు. అలా ఎవరైతే నిబంధనలు పాటించకుండా హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రాలను రెన్యువల్ చేసుకోక పోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జమ్మల మడుగు పట్టణంలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్లో మరియు ఫిజియోథెర పీ సెంటర్లను సందర్శించి సర్టిఫికెట్లను పరిశీలిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. జి. సుచరిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగంపై శిక్షణ

విశాలాంధ్ర- లింగాల: లింగాల రైతు సేవ కేంద్రంలో రైతు సేవ కేంద్ర సిబ్బందికి పంట కోత ప్రయోగంపైన గురువారం వ్యవ సాయా ధికారి రమేష్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ అధికారి మాట్లాడు తూ పంట కోత ప్రయోగం ఆధారంగానే దిగు బడిని అం చనా వేయడం జరుగుతుందని, అలాగే వరి పంట గ్రామ ఇన్సూరెన్స్ యూనిట్గా కంది, మినుము, జొన్న, ఉల్లి పంటలు జిల్లా యూనిట్ గా వీటికి దిగుబడి అదారితంగా ఇన్సూరెన్స్ వర్తిస్తుంద న్నారు. వేరుశెనగ, అరటి, చీనీ, పత్తి పంటలు వాతావరణ అదారి తంగా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. కాబట్టి పంట కోత ప్రయో గలను ప్రతిష్టతమకంగా నిర్వహించి దిగుబడిని అంచనా వేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు.ఈఅలాగే లింగాల మండలా నికి 400 ప్యాకెట్ పొద్దుతిరుగుడు మినికిట్లు మంజూరు చేశారన్నా రు. పంట సాగు చేసే రైతులు రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పవర్లిఫ్టింగ్లో ట్రిపుల్ఐటీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ కళాశాల విద్యార్థులు పవర్ లిఫ్టింగ్లో ప్రతిభ చాటారు. ఈ పోటీ లో 16 పతకాలు, రెండు చాంపియన్షిప్ గెలుచుకున్నట్లు డైరెక్టరు అమ రేంద్ర తెలిపా రు. ఇదంతా ట్రిపుల్ఐటీ అధికారుల ప్రత్యేక చొరవతో సాధించామని విద్యార్థులు ఈ సందర్భంగా వెల్లడించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిస్తామని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.

# సామాజిక విప్లవవీరుడు బోయి భీమన్న: జెవివి

విశాలాంధ్ర-పులివెందుల: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సామా జిక విప్లవవీరుడు బోయి భీమన్న కవి జనవిజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్య దర్శి సనావుల్లా కొనియాడారు. భీమన్న జయంతిని పురస్కరించుకుని ఆయన మాట్లా డుతూ బోయి భీమన్న సామాజిక చైతన్యాన్ని ఆశించి రచనలు చేసి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవి, రచయిత. మారుమూల పల్లెలో దళిత పాలేరు ఇంట పుట్టి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, పద్మ భూషణ్తో పాటు లెక్కకు మిక్కిలిగా గౌరవ, సన్మానా లందుకున్న కవి, బోయి భీమన్న. పేదరికంతో పాటు, అంటరానితనం వంటి దురాచా రాలు కూడా చిన్నప్పటినుండి భీమన్నకు అనుభవమే. సహజంగానే ఆయన వీటిని నిరసిం చాడు. అంబేద్కర్ వ్రాసిన కులనిర్మూలన పుస్తకాన్ని తెలుగులోకి తర్జుమా చేశాడు. భీమన్న 1911 సెప్టెంబరు 19న తూర్పు గోదావరి జిల్లా మామిడికుదురు గ్రామం లో ఓ హరిజన కుటుంబంలో పుట్టాడు. నాగమ్మ మరియు పుల్లయ్య ఇతని తల్లిదండ్రులు. వీరికి పంచ పాండవుల వలె ఐదుగురు మగపిల్లలు మరియు ఒక ఆడపిల్ల జన్మించారు. పుల్లయ్య తన మగపిల్లలకు వరుసగా ధర్మరాజు, భీమన్న, అర్జునుడు, నకులుడు, సహ దేవుడు అనే పేర్లు పెట్టాడు. భీమన్న 1935లో బి.ఎ. పరీక్షల్లో ఉత్తీర్ణుడై 1937లో బి.ఇడి. పూర్తి చేశాడు. గుడిసెలు కాలిపోతున్నాయ్ గ్రంథానికి కేం ద్ర సాహిత్య అకాడెమీ అవార్డు వరించింది. 2001లో భారత ప్రభుత్వం భూమన్నను పద్మభూషణ్ బిరుదు తో సత్కరించింది. 2005 డిసెంబరు 16న హైదరా బాద్లో తుదిశ్వాస విడిచారు.

## కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు

విశాలాంధ్ర -సుండుపల్లె : తెలుగుదేశం పార్టీని విమర్శించే నైతిక హక్కు వైసిపి నాయకులకు లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన బిజెపి నాయకులు గురువారం మండల కేంద్రంలోని అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాత్రికే యాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా జన సేన పార్టీ నాయకులు రామ శ్రీనివాసులు మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మండల కో ఆప్షన్ గా నీకు లేదని వైసిపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల కాలంలో తట్టదు మట్టితో ఒక్క గుంత పూడ్చలేదని విద్యా విశేషాలు అలాగే ఐదు సంవత్సరాల కాలంలో 18 కిలోమీటర్లు రోడ్డును పూర్తి చేయలేని దౌర్భాగ్య స్థితిలో బతికామని ఝరి కోన సాగు,తాగు నీటి కాలువలు, రోళ్ల మడుగు మంచినీటి పథకం, వైసీపీ నాయ కుల సొంత స్వలా భం కోసం ఇసుక, టిప్పర్లు, కాపాడు కు నేం దుకు అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకొని పోయిందని, ఇప్పటికి నష్టపోయి నా బాధితులను ఆదుకోలేదని ఇండ్లు కట్టివలేదని అన్నారు. అలాగే పించా ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టు కు పోయిన రైతులను ఆదుకోలేదు, మీకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదనిన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనం శెట్టి వెంకట రమణ, మేకల మహబూబ్ బాషా, రామానుజులు, చెన్న కృష్ణ, జలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును విమర్శించే అర్హత కాకాణికి లేదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేపడుతు న్న అభివృద్ధి పై మాట్లాడే అర్హత వైసిపి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి లేదని తెలుగు దేశంపార్టీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం టిడిపి కార్యాల యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి నిప్పులు చెరిగారు. రమేష్ మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలు వైసిపి కి 11 అసెంబ్లీ సీట్లకే పరిమితం చేసినా బుద్ధి రాక పోవడం దారుణం అన్నారు. కష్టాన్ని ఏలా ఎదు ర్కోవాలో చంద్రబాబు ను చూసి నేర్చుకోవాలన్నా రు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ 100 రోజుల్లో చంద్రబాబు అద్భుత పాలన అందిం చారని కొనియాడా రు.వైసిపి 100 రోజుల్లో ఆరాచక పాలన సాదించిం దన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఆరాచక పరిస్థితులకు కళ్లెం వేసి ప్రజలు శాంతిని అస్వాదించే ప్రశాంత వాతావరణా న్ని కలిగించడంలో కూడా ప్రభుత్వం ఘన విజయం సాధించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కు చంద్రబాబు కట్టుబడి పని చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో కస్తూరి శ్రీధర్ నాయుడు, ఈశ్వరయ్య నాయుడు,షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర సోదర భావంతో మెలగాలి

విశాలాంధ్ర- పులివెందుల: విద్యార్థులం దరూ పరస్పర సోదరసోదరీ భావంతో మెలగాలని జెఎన్ టియు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరుణకాంతి, వైస్ ప్రిన్సిపల్ సుబ్బారెడ్డిలు అన్నారు. స్థానిక జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. మొదటగా ఉదయం 10 గంటలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణకాంతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సి పాల్ మాట్లాడుతూ ఈ కళాశాల 2006వ సంవత్స రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభించారన్నారు. ఈ కళాశాల విద్యార్థులు కళాశాల వనరు లను ఉపయోగించుకొని, బాగా చదువుకుని తద్వారా కళాశాలకు మరియు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కనికరంలేని లక్ష్యాన్ని నిర్దేశించడం, కృషి, అంకిత భావం మరియు దృఢ సంకల్పంతో ప్రతికూల పరిస్థి తుల్లో కూడా తమ కెరీర్లో గొప్ప ఎత్తులను ఎలా చేరుకోవాలో విద్యార్థు లను ప్రేరేపించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి మొదటి సంవత్సరం విద్యార్థులకు సంబం ధించిన ఆర్-23 రెగ్యులేషన్ సిలబస్, కళాశాల క్రమశిక్షణ, ఇంజనీరిం గ్ విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండల పరిషత్ కార్యాలయంలో గురు వారం మండల ప్రత్యేకాధికారి సన్యన్న ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఆయన తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, పం చాయతి సెక్రెటరీ లు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-వేంపల్లి: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, ఉపాధ్యక్షురాలు సుష్మారెడ్డిలు అన్నారు. ప్రధానమంత్రి మోదీ జన్మ దినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవ పక్షోత్సవాల్లో భాగంగా వేంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావర ణం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాల న్నారు. అవి వృక్షాలుగా అవతరిస్తే బహుళ ప్రయోజాలు కలిగిస్తాయని వారు వెల్లడిం చారు. కార్యక్రమంలో బిజెపి వాణిజ్య విభా గం అధ్యక్షుడు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు మునగాల ప్రసాద్ రెడ్డి, మరియు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది. ఈ కార్యక్రమంలో సుష్మా మాట్లాడుతూ వేంపల్లిలో ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో చెట్టు అనే మంచి కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని మొక్కలు నాటే ప్రయత్నం చెయ్యాలని అన్నారు.

## అప్రకటిత కరెంట్ కోతలతో ఇక్కట్లు

విశాలాంధ్ర-గాలివీడు: పట్టణంలో అప్రకటి త కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పగలు రాత్రి అనే తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు.కరెంట్ ఎప్పుడు పోతుందో..ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. ఒకపక్క ఎండలు మండిపోతుండగా అనధికారికంగా కరెంట్ సరఫరాను గుంటల తరబడి తీసేస్తుండటంతో ఫ్యాన్లు తిరగక, గాలి రాక వృద్ధులు,చిన్నారులు నరకం చూస్తున్నారు. ఇన్వర్టర్లు(బ్యాటరీ) లేని వ్యాపార దుకాణాలు,ఇళ్లలో వుండేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సిబ్బందిని ఆరాతీస్తే కోతలు లేవని గోపనపల్లె,గోరాన్ చెరువు సబ్ స్టేషన్లలో లోడ్ ఎక్కువై సిటీలు పోవడం వలన గత రెండు రోజులుగా అంతరాయం కలిగిందంటున్నారు.

## విద్యార్థులతో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం. కమిషనర్ వై. ఓ. నందన్ సారథ్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నగరపాలక సంస్థ లో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కడప నగరపాలక సంస్థ మరియు మున్సిపల్ మెయిన్ స్కూల్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా కమిషనర్ ప్రొద్దుటూరు, కమలాపురం, ఎర్రగుంట్ల ప్రాంతాల అధికారులతో పాటు, కడప నగర పాలక శాఖాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భం గా, కమిషనర్ వై.ఓ. నందన్ ఉద్యోగులందరికి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించి, స్వచ్ఛత హి సేవ యొక్క ప్రాధాన్య తను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొద్దు టూరు కమిషనర్, కమలాపురం కమిషనర్, ఎర్రగుంట్ల కమిషనర్, అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, సిటీ ప్లానర్ సూరజ్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, సిఎంఎం హరి ప్రసాద్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన మండల ఆఫీసరుకు ఘన సన్మానం

**విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం :** మండల ప్రత్యేక అధికారిగా 2022 బ్రహ్మంగారిమఠం మండలానికి ప్రత్యేక సోషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నరసింహారెడ్డి బదిలీ పైనా కాశినాయన మండలం సోషల్ ఆఫీసర్ గా బదిలీ కావడంతో ఆయనకు బ్రహ్మంగారిమఠం మండల పరిషత్, అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి, మండల అభివృద్ధి అధికారి, వెంగముని రెడ్డి, వెలుగు ఏపిఎం, ఉపాధి ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖ అధికారులు కలసి బదిలీపై వెళ్లిన అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలానికి ప్రత్యేక సోషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ప్రజలకు రాజకీయ నాయకులకు అందరికీ మంచిగా ఉంటూ తన ఉద్యోగరీతిలో ఆయన సేవలు చేశారని పక్క మండలం కాశినాయన బదిలీ కావడం బాధాకరంగా ఉందన్నారు. . ఈ కార్యక్రమంలో ఏవో మల్లికార్జున రావు ఈవోపీఆర్డి, జాన్ కెనాల్, ఎంపీడీవో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్, సుజనేంద్ర, పంచాయతి కార్యదర్శులు వెలుగు ఏపిఎం, ప్రకాష్ రావు, ఏపీవో హరికృష్ణ, సచివాలయం సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళ మృతి

**విశాలాంధ్ర -మదనపల్లి :** పాము కాటేసి మహిళా రైతు మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన మదనపల్లె మండలంలో గురువారం మధ్యాహ్నం జరిగింది. ఏడాది క్రితం నీట మునిగి కన్న కొడుకు మృత్యువాత పడ్డ ఏడాది తిరగకనే అదే రోజే కన్నతల్లి పాముకాటుకు గురై మృత్యువాత పడడంతో ఆ ఇంట తీవ్ర విషాదాన్ని నింపింది. ఘటనపై మృతురాలి కుటుంబీకులు, తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని దుబ్బిగాని పల్లె పంచాయతీ, గొల్లపల్లికి చెందిన శ్రీనివాసులు భార్య రమాదేవి (40), తన వ్యవసాయ బోరు వద్ద పొలం పనులుచేస్తుండగా, కాలిపై పాము కాటేసింది. దీంతో ఆమె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబీకులు వెంటనే 108 కు సమాచారం అందించారు. 108 సూరి బాదితురాలిని హుటా హుటిన జిల్లా ఆసుపత్రికి తరలించే లోపే ఆమె మృతి చెందింది. ఏడాది క్రితం కొడుకు నీడ మునిగి చనిపోవడంతో ఆ కుటుంబం ఇంకా కోలుకోలేదు. ఏడాది ఇక్కడ తిరగకనే అదే రోజే ఇంట్లో మరొకరు మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నారు. రమాదేవి మరణ వార్తతో గొల్లపల్లిలో విషాద చాయలు అలుముకున్నాయి. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం !

### స్పందించని కాలుష్య నియంత్రణ మండలి- సిమెంటు పరిశ్రమ ఉద్యోగి కనుసన్నల్లో

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** సిమెంటు పరిశ్రమలు వినియోగిస్తున్న కార్బన్ పౌడర్‌నిల్వ కేంద్రాల నిర్వహన కారణంగా సమీప గ్రామాల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నవైనంపై పత్రికల్లో వరుసకథనాలు వస్తున్నప్పటికీ అలాంటి కేంద్రాలపై ఉక్కుపాదంమోపి వాటిని సమూలంగా నిర్మూలించాల్సినవాతావరణ కాలుష్యనియంత్రణ మండలి అధికారులుఏ కారణం చేతనో చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వంనుండి ఎలాంటి అనుమతులు లేకుం డానేఈ కేంద్రాలుకొనసాగుతుండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న ఖర్మఅని చెప్పవచ్చు. కమలాపురం మండలం తురకపల్లెగ్రామ సరిహద్దు నల్లలిం గాయపల్లె సచివాలయంపరిదిలోని ప్రభుత్వ బంజరు భూమిని కేంద్రంగాచేసుకొని ఈ ప్రాంత ఓ సిమెంటు పరిశ్రమలోనిఉన్నతస్థాయి ఉద్యోగి కనుసన్నల్లో ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం. ఇక్కడికార్బన్ పౌడర్‌నిల్వ కేంద్రం కారణంగా వైకోడూరు, తురకపల్లె, తలపనూరు, నల్లలింగాయ పల్లె గ్రామాల ప్రజలు వ్యాధులబారిన పడే ప్రమాదం నెలకొంది. గ్రామ పంచాయ తీ, సచివాలయంలో క్షేత్ర స్థాయి ఉద్యోగులు, సిబ్బంది ఉంటారు. వీరికి తమ పరిధిలో జరిగే చట్టవ్యతిరేక వ్యవహారాలు తెలియవని అను కోవడం పొరపాటే అవుతుంది. ఇలాంటి కార్యకలాపాలను పసిగట్టికట్టడి చేసే అధికారం మండల రెవెన్యూ కార్యాలయం ఉద్యోగులకు ఉంటుంది. మరీ ముఖ్యం గా కాలుష్య నియంత్రణ మండలిఅధికారులు ఫిర్యా దులుఅందిన పిదపైనా స్పందించాల్సి ఉంది. సదరు ఉన్నత ఉద్యోగితన పలుకుబడితో ప్రభుత్వ అధికారులను తనదైనశైలిలో మచ్చిక చేసుకొని ఈ దందాను నిర్వి గ్నంగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నా యి. కార్బన్‌పౌడర్ నిల్వ కేంద్రంపై ప్రజాసమస్యల పరిష్కారవేదిక ద్వారా పలువురు ఫిర్యాదుకూడా చేసిఉన్నారు. ఇప్పటికైనాసదరు శాఖల ప్రభుత్వ అధికారులు స్పందించి ఈప్రాంతంలో కొనసాగుతున్న కార్బన్ పౌడర్ నిల్వకేంద్రాల నిర్వాహకులపై కఠినచర్యలుతీసుకోవడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలని పలువురుగుర్తుచేస్తున్నారు.

# కూటమిది ప్రజలు మెచ్చిన పాలన

**విశాలాంధ్ర-చెన్నూరు :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తి అయిందని ప్రజలు మెచ్చిన పాలన టీడీపీ పాలన అని టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కుంచం రామ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంద రోజులలో పాలన గాడిలో పెట్టేందుకే సమయం సరిపో వడం లేదని గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలను చక్క దిద్దేందుకే సమయం సరిపోతుందన్నారు. పింఛన్లు రూ.4వేలు వికలాంగులకు 6వేలు ఇచ్చి పేదలకు అండగా నిలవడం జరిగిందని ఇంకా సూపర్‌సిక్స్ లోని పథకా లను అమలు చేసేందుకు రూపకల్పన తయారు చేశారని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల కోసమే శ్రమిస్తున్నారన్నారు. వరద బాధితుల కోసం నిరంతరం వారికి అందుబాటులో ఉండి వారు కోలుకునేంత వరకు సహాయ సహకారాలు అందివ్వడం జరిగిందన్నారు. వందరోజుల పాలనలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కాకపోతే కొంతమంది వైసీపీ మూకలు ఏదో ఒక సాకుతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఒక్కొక్కటిగా చంద్రబాబు నాయుడు చెప్పిన పథకాలు అమలుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని ఆయన పేర్కొన్నారు.

## వరద బాధితులకు ధాత్రి పౌండేషన్,షిర్డ్స్ సంస్థల బాసట

**విశాలాంధ్ర- మదనపల్లె :** భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలతో సర్వం కోల్పోయిన వరద బాధితులకు ధాత్రి పౌండేషన్,షిర్డ్స్ స్వచ్ఛంధ సంస్థలు బాసటగా నిలిచాయి. విజయవాడ నగరం సమీపంలోని ఒగిరాల గ్రామం నందు గురువారం ఫ్లడ్ రిలీఫ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 250 కుటుంబాలకు రూ. 2500 వేలు విలువ చేసి నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ వరదల కారణంగా విజయవాడ నగరంతోపాటు చాలా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నా యన్నారు. దీంతో వారు సర్వం కోల్పోవడం బాధాకర మన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో దేశ వ్యాప్తంగా ప్రముఖులు,సంస్థలు,సెలబ్రెటీలు వరద బాధితులను ఆదుకోవడానికి పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించడం హర్షణీయమన్నారు. . అదేవిధంగా తమ సంస్థలు సమాజ హితం కోసం ఎల్లప్పుడు ముందు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు.

## ప్రజా ప్రభుత్వానికి 100 రోజులు

**విశాలాంధ్ర- సిద్ధవటం :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆలోచన ఆచరణ బావి తరాల భవిష్య త్తును ఆలోచించుకొని ఒక విజన్ లాంటి నాయకు లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి తన నివాసంలో గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనకు 100 రోజులు కాబట్టి ఏపీకి తిరిగి ప్రాణం పోసిన నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యాలయాల్లో ప్రజల సమస్యలు అర్జీలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు సమస్య పరిష్కారం చేస్తున్న మా రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎవరూ సాటి రారు అని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని అన్నా క్యాంటీన్లు రాష్ట్రమంతా ఏర్పాటు చేస్తున్నారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసిన కూడా నిధులు లేకపోయినా 100 రోజుల్లో అద్భుత పాలన అందించిన ఘనత ఆ కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం వచ్చాక చెప్పిన వాగ్దానం ప్రకారం 7000 పెన్షన్ ఇవ్వడం కూడా ఒక చరిత్ర సృష్టించిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వైకాపా నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు.

## విజయజ్యోతికి 'ఇల్లూరు' అభినందనలు

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** జిల్లాకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలిగాబాధ్యతలు స్వీకరించిన డాక్టర్ విజయజ్యోతిని గురువారం ఎర్రగుంట్లకు చెందిన ఆపార్టీ అనుబంధకిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ఇల్లూరుకృష్ణారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగాకలుసుకొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని రాజకీయపరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. విజయజ్యోతిని కలిసినవారిలో కిసాన్‌సెల్ రాష్ట్రకార్యదర్శి వెంకటరమణారెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గపార్టీ కోఆర్డినేటర్ జకరయ్య,పార్టీ మహిళా అధ్యక్షురాలు తదితరులు ఉన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**విశాలాంధ్ర - జమ్మలమడుగు :** వార్డులను స్వచ్ఛంగా ఉంచితే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేయాలని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా జమ్మలమడుగు పట్టణంలోని స్కూల్ విద్యార్థుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్తను సేకరించి పరిసరాలను స్వచ్ఛంగా మార్చారు. అలాగే పళ్ళు ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులతో మురుగునీటి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా సిబ్బంది, టిట్కో సిబ్బంది మరియు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించుకుంటే లైసెన్స్ రద్దు

**విశాలాంధ్ర -రామసముద్రం :** మందుల దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించి మందులు విక్రయించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి తెలిపారు గురువారం ఆయన రామసముద్రం మండలంలోని మెడికల్ షాపులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై ప్రభుత్వ నిఘా ఉందని హెచ్చరించారు. మత్తు మందులు నిద్ర మాత్రలు డాక్టర్ చీటీ లేకుండా విక్రయించవద్దని చెప్పారు. మదనపల్లి, తంబళ్లపల్లి, కలికిరి, పీలేరు, కురబలకోట, బి కొత్తకోట, రామసముద్రం, నిమ్మనపల్లి, మొలకలచెరువు లలోని అన్ని మెడికల్ షాపులను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిషేధిత మెడికల్స్ విక్రయిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాలన్నారు.

# హోంగార్డ్స్ పనితీరు భేష్

## పరేడ్ ను తనిఖీ చేసిన కమాండెంట్ ఎం.మహేష్ కుమార్

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లె డిఎస్పి కార్యాల యంలోని పెరేడ్స్ మైదానంలో గురువారం హెూంగార్డ్స్ పరేడ్ ను రాయలసీమ రీజనల్ హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ తనిఖీ చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డిఎస్పీ కొండయ్యా నాయుడు సూచనలతో స్థానిక డిఎస్పీ కార్యాలయంలో హెూంగార్డ్స్ పెరేడ్ జరిగింది. ఈ పెరేడ్ కు హెూంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్ హాజరై హెూంగార్డ్స్ పరేడ్ తనిఖీ చేసి మాట్లాడుతూ.. హెూంగార్డ్స్ పోలీస్ శాఖతో పాటు పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్నారని, పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంటు న్నారన్నారు. విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని. ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే సబ్ డివిజన్ హెూంగార్డు ఇంచార్జులకు గాని, లేదా రిజర్వ్ ఇన్స్పెక్టర్ కు గానీ, తీవ్రమైన సమస్య ఎదురైనప్పుడు. ఆర్ఐ ద్వారా ఉన్నతాధికా రులకు తెలియజేసి సమస్యను పరిష్కరిం చుకోవా లన్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించు కోవాలని, సమస్యను సకాలంలో గుర్తించి వైద్య చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు. హెూంగార్డ్స్ సంక్షేమానికి చేపట్టిన చర్యలను వివరించారు. హెూంగార్డ్స్ కొన్ని సమస్యలను కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ కు విన్నవించగా.. ఉన్నతాధికారల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ బి. చిన్నికృష్ణ, హెూంగార్డ్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జి. వెంకటాచలపతి , మదనపల్లి సబ్ డివిజన్ హెూంగార్డ్స్ ఇంఛార్జి హెడ్ కానిస్టేబుల్ రమేష్, హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

## వేద విద్యార్థులకు రుద్యోగ భృతి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిరుద్యోగ భృతి వేద విద్యకు అభ్యసించేవారు నిరుద్యోగ వేద పండితులకు నిరుద్యోగ భృతి ,3000)చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కల్పించిందని రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ఉత్తరాల మేరకు, కడప జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, శంకర్ బాలాజీ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం వేదవిద్యను అభ్యసించేవారు నిరుద్యోగ భృతి చెల్లించాలని 3000 ప్రభుత్వం చెల్లిస్తుందని అందులో భాగంగానే అనుమతి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా వేద విద్యను అభ్యసించే వారు జిల్లాలో ఉన్న వేద పండితులు నిరుద్యోగ భృతి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆధార్ కార్డు జిరాక్స్ లు బ్యాంక్ అకౌంట్లు జిరాక్స్ వేద విద్యన పొందిన సర్టిఫికెట్లను జతపరిచి జిల్లా దేవదాయ శాఖ కార్యాలయానికి పంపియ వచ్చని అని, 25, 9, 2024 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 99669 6155) ఆర్ఆర్ నరసింహా సింగ్, 9290952 934, శివయ్య, 9581801858ప్రసాద్, 73965765 864 సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడే

విశాలాంధ్ర-పులివెందుల: పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం కూడా అక్కడే ఉంటుందని ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ మాధవ అన్నారు. పట్టణ పరిధిలోని రంగనాథస్వామి ఆలయ సమీపంలోని కూరగాయల మార్కెట్లో గురువారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతంలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను సేకరించి పురపాలక సంగం చెత్త కుండీలలో వేశారు. ఈ సందర్భంగా మాధవ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యనివ్వాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జయమ్మ, అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డి ఆర్ పి అల్లావల్లి ఆదర్శ్ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారం తో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో సందేపల్లి ఆదర్శ పాఠశాలలో గురువారం హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల అవగాహన కల్పించ డం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చు అన్నారు. చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు 200 గ్రామాల్లో అవగహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేటి నుండి ప్రజాదర్బార్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈనెల 20వ తేదీ నుండి రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా రాష్ట్ర యువజన క్రీడ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. 20న చిన్నమండెం, 21న సంబే పల్లి, 22న రాయచోటి రూరల్, 23న రామాపురం, 24న గాలివీడు, 25న రాయచోటి మున్సిపాలిటీ, 26న లక్కిరెడ్డిపల్లి మండలాలలో ప్రజా దర్బార్ ఉంటుందన్నారు.

# ఘనంగా ఆర్‌సిపిఈ 40వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఆర్‌సిపిఈ) స్థాపించబడి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గురు వారం కళాశాల లో రూబీ జూబ్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. 1984వ సంవత్సరంలో అప్పటి ప్రొద్దుటూరు శాసన సభ్యులు కీ.శే డా.ఎంవి రమణారెడ్డి గారు ప్రొద్దుటూరు డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయలసీమ ప్రాంతంలో వ్యాయామ విద్యా కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి ఏర్పాటు చేసిన ఈ కళాశాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేటు యాజమాన్యంలో ఏర్పాటుచేసిన మొట్టమొదటి వ్యాయావ విద్యా కళాశాలగా ప్రారంభమై 40దశాబ్దాలు పూర్తి చేసుకోవడం జరిగింది. ఎన్‌సిటిఈ మరియు యూజీసీ గుర్తింపుతో పాటు ప్రస్తుతం వ్యాయామ విద్యలో డిప్లొమా, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు అందిస్తున్న ఏకైక గ్రాంట్ ఇన్ ఎయిడ్ కళాశాల కావడం గమనార్హం. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు కీ.శే డాక్టర్ యం.వి రమణారెడ్డి విగ్రహానికి కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రవిశంకర్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో వ్యాయామ విద్య అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన ఈ కళాశాలను అప్ప టి రాష్ట్ర ప్రభుత్వం దీనిని రాష్ట్ర స్థాయి కళాశాలగా ప్రకటించడంతో, ఉమ్మడి రాష్ట్రంలోని ఆంధ్ర, తెలంగాణ మరియు రాయల సీమ ప్రాంతాలకు 42:36:22నిష్పత్తిలో విధ్యార్థులకు అవకాశం ఇచ్చింది. ఫలితంగా గత 40సంవత్సరాలలో వేలాది యువతీ యువకులు వ్యాయామ విద్యా ఉపాధ్యా యులుగా ఈ కళాశాలలో శిక్షణ పొంది రాష్ట్ర వ్యాప్తంగా మరియు ఇతర రాష్ట్రాలలో పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యా లయాల వరకు ఉపాధి అవకాశాలు దొరకడం జరిగిందని పేర్కొన్నారు. ప్రైవేటు విద్యారంగంలో తీవ్ర పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో వ్యాపార ధృక్పతంతో కాకుండా సేవా ధృక్పతంతో నడుపబడుతున్న ఈ కళాశాల దక్షిణ భారతదేశంలోని ఉత్తమ వ్యాయామ విద్యా కళాశా లలో ఒకటిగా పేరొందడానికి విశేష కృషి సలుపుతున్న యాజమా న్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జేఎన్‌టీయూ అనంతపురం జూలై 2024లో బీటెక్ థర్డ్ ఇయర్ సెకండ్ సెమిస్టర్‌కు నిర్వహించిన పరీక్ష ఫలితాలలో సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూ ట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగానికి చెందిన ఎన్.పవన్ కుమార్ రెడ్డి-87.22, బి.వసంత- 85.22, టీ.చంద్రిక- 82.20, ఈఈఈ నందు ఎం.గురు సుప్రియ-89.56, ఏ.నిఖిత- 89.44, కె.సుమంత్- 89.22, ఈసీఈలో సీ.సునీత- 87.00, కే.ప్రణీత- 86.67, సీ.గాయత్రి దేవి-87.11, సీఎస్ఈలో ఎస్. మహేశ్వరి-84.78, ఆర్.షేక్ మహమ్మద్ సాహిల్- 84.00, సీ.సాయి శైలజ-83.67శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కిం చుకున్నారని ప్రిన్సిపాల్ డా.పాండు రంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మెన్ బిసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, హెచ్ఓడి లు, అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ. వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు.

## శ్రీనివాసులుకు టీడీపీ నేతల నివాళులు

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల కేంద్రం లోని అగ్రహా రం గ్రామం కు చెందిన తెదేపా సీనియర్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ బొంగు శ్రీనివాసులు అనారోగ్యంతో తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు, మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఖాజీపేట తెదేపా మండ లం అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి తో పాటు తెదేపా నాయ కులు, భూమయ్య పల్లె సర్పంచ్ కొంగని వెంకటసుబ్బయ్య. తెదేపా సీనియర్ నాయకులు నిగినేని పుల్లయ్యనాయుడు. మామిళ్ళ కృష్ణారెడ్డి. నంద్యాల సుబ్బయ్య యాదవ్. వీరయ్య. జైల్ సుబ్బరాయుడు. మాజీ సర్పంచ్ రెడ్యం.వెంకట్రామిరెడ్డి. భూమాయపల్లె నాగేష్. ముల్లపాకు సుబ్బరాయుడు అగ్రహా రం రమణయ్య. భూమాయపల్లె. చంద్రమోహన్, బాబు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె గంగాధర్. సీనియర్ తెదేపా నాయకులు బొంగు శ్రీనివాసులు మృతికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. ఆయన స్వగ్రామం అగ్రహారంలో వారి స్వగ్రహంలో శీను మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.

## రైలు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

విశాలాంధ్ర -మదనపల్లి : కదులుతున్న రైల్లో నుంచి పడి లారీ డ్రైవర్ తీవ్ర గాయ పడినట్లు కదిరి రైల్వే ఎస్సై రహీం తెలిపారు. తమిళనాడు రాష్ట్రం, సేలంకు చెందిన లారీ డ్రైవర్ సుబ్రమణి (54), కదిరి ధర్మవరం మధ్యలో ఉన్న కంపెనీలో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో స్వగ్రామానికి వెళ్లిన డ్రైవర్ విధులకు హాజర య్యేందుకు తిరిగి గురువారం ట్రైన్‌లో కదిరికి వెళుతుండగా, మార్గ మధ్యంలోని మదన పల్లె మండలం, సీటీఎం గ్రామం, ఆంజనేయ స్వామి గుడివద్ద రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారీకింద పడి కాళ్ళు,చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. 108సూరి క్షతగా త్రున్ని చికిత్స కోసం వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిం చారు. ఘటన సమాచారం అందుకున్న కదిరి రైల్వే ఎస్సై రహీం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అక్రమ ఇసుక తరలింపుపై కేసు నమోదు

విశాలాంధ్ర-గాలివీడు: అక్రమంగా ఇసుక తరలింపు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గాలివీడు ఎస్సై పి.రామకృష్ణ తెలిపారు.గురువారం గుట్టు చప్పుడు కాకుండా కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండా తలముడిపి గ్రామం పాపాఘ్ని నది నుండి గాలివీడుకు ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా పసల వాండ్ల పల్లె వద్ద పట్టుకుని రవీంద్రపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. అంతేగాక కోడిపందేలు, పేకాట,క్రికెట్ బెట్టింగ్ పై గట్టి నిఘా ఉంచామని ,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కటకటాల పాలవుతారని హెచ్చరించారు.

# స్వచ్ఛత హై సేవలో మున్సిపల్ కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీలోని స్వరూప్ కంటి ఆసుపత్రి పక్కన గల దంపును స్వచ్ఛత హై సేవలో భాగంగా మున్సిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో తొలగించడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తచెదారాన్ని వేయ కూడదని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ సుబ్బరాయుడు మరియు శానిటరీ సెక్రటరీలు శ్రీనివాసుల రెడ్డి, కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాకార్యం: ఎంపి అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : స్థానిక నాయక్ సాబ్ (ఆద్రె ఘర) వీధిలో మిలాద్ ఏ నబి సందర్భంగా ఇలియాస్, అన్వర్ ఆధ్వర్యములో గల్ఫ్ ప్రవాసాంధ్రుల సహకారంతో పేదలకు అన్నదాన కార్యక్రమములో కడప ఎంపీ వై.యస్. అవినాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, కడప మేయర్ కె. సురేష్ బాబులు పాల్గొన్నారు. గురు వారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవక్త మహమ్మద్ జన్మదినం ఈ నెల పూర్తిగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు సేవ కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయం ఇలియాస్, అన్వర్ వారి మిత్ర బృందం గల్ఫ్ ప్రవాసాంధ్రులు ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించడం ఇటువంటి మంచి కార్యక్రమానికి మమ్మల్ని పిలిచినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.

## అన్నమయ్య ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా రామాంజనేయులు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : రాష్ట్ర అధ్యక్షులు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ సమక్షంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాదిగలకు అండగా ఉంటామని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగలకు అండగా ఉండడమే కాకుండా మాదిగలు రాజ కీయ, ప్రాధాన్యత కల్పించి విజన్ నాయకులకు, కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని కోరారు. జిల్లా అధ్యక్షునిగా సహకరించిన తప్పిట హరిబాబు, కడప జిల్లా అధ్యక్షులు శివ, రమణ, కృతజ్ఞ తలు తెలియజేశారు.

## వర్షం కోసం దండు మారెమ్మకు జలాభిషేకం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధి లోని ఎర్రమనేని పాలెం పంచా యతీ కుంటల ముందర లో దండుమారెమ్మ ఆల యంలో దండుమారెమ్మ తల్లికి గ్రామస్తులు వర్షం కోసం జలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసారు. గతంలో ఆగస్టు సెప్టెంబర్ నెలలో వర్షాలు విరివిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉన్నారని, కొన్ని నెలలుగా నీ వర్షాలు కురవకపోవడంతో,వర్షాదారిక రైతులు వేరుశనగ వరి మామిడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురవాలని ప్రార్థనలు చేశారు.

## ... ప్రణాళికలు రూపొందించండి

(మొదటి పేజీ తరువాయి) అంశాలతో అభివృద్ధి ఎలా సాధించవచ్చు అని ఆలోచించి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. 100 రోజులు, వార్షిక, ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతి శాఖ ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రణాళికలను రూపొందించేటపుడు ఆయా శాఖల కార్యక్రమాలు ఆచరణ సాధ్యంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, డిపిఓ ధనలక్ష్మి, డ్వామా పీడీ మద్దిలేటి, డిఆర్‌డిఏపిడి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-రాయచోటి : ప్రస్తుత సమాజంలోని విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యను అభ్యసించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఏఐఎమ్ అకాడమీ సీఈవో డాక్టర్ అహమ్మద్ బాషా కోరారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురు వారం మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థుల కోసం స్వాగత్ 2కె24 ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాచవీడుపిరమిడ్ ధ్యాన కేంద్ర ఫౌండర్ డి.సతీష్ కుమార్ విశిష్ట అతిథిగా ఏఐఎమ్ అకాడమీ సీఈవో డాక్టర్ అహ్మద్‌భాష షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఎంబీఏ పాలిటెక్నికల్ చదివే విద్యార్థులు కృషి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని దీనికోసం విద్యార్థుల ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. సమావేశంలో రాచవీడు పిరమిడ్ ధ్యాన కేంద్ర ఫౌండర్ డి.సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా భారత దేశంలో యువత అధికమని కావున క్రమశిక్షణ అంకిత భావంతో అను కున్న లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. మేనేజ్మెంట్ రంగంలో అత్యధిక వేతనం తో కూడిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని, కావున యువత మేదోసం పత్తిని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థులకు 100 శాతం ఉద్యోగ అవకాశాల కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని అకడమిక్ అంశాలతో పాటు సెమినార్, వేబినార్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ. బాలాజీ ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలోని ప్రజలు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉం డాలని లాయర్లు వై మోహన్ రెడ్డి రామాంజనేయులు కోరారు. రాయచోటి పట్టణం పిసిఎస్ఎస్-టీఐఎన్. జి.ఓ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ సూచనల మేరకు జిల్లా వైద్య శాఖ సహకారంతో క్రైసిస్ సమావేశం ఏర్పాటు చేశారుసమావేశానికి వై.మోహన్‌రెడ్డి, రామాంజనేయు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ స్త్రీలకు 18 సంవత్సరాలు పురుషులకు 21 సంవత్సరాలు ఉంటే వివాహానికి అర్హులన్నారు. అమైతిక బాలికల ట్రాపింగ్ యాక్ట్ గురించి ప్రజలకు తెలియజేశారు. అమ్మాయిల అక్రమ రవాణా గురించి తెలియజేశారు. అక్రమ రవాణా అయినటువంటి అమ్మాయిలని బలవంతంగా వ్యభిచారంలో దించుతున్నా రు అని వారితో అనైతిక కార్యక్రమాలు చేయిస్తున్నా రని తెలియజేశారు. మేజర్ అయిన స్త్రీలు, పురుషులు కలిసి జీవించడం చట్టరీత్యా నేరం కాదని తెలియ జేశారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల చిన్న చూపు చూడడం తగదన్నారు. వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు చట్టాలు ప్రజలకు వివరించారు. సమావేశంలో ప్రాజెక్ట్ మేనేజర్ స్వాతి మాట్లాడుతూ తమ సంస్థ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడం వ్యాధిగ్రస్తులకు ఎప్పటికప్పుడు నివారణ మార్గాలు తీసుకోవాల్సిన ఆహారం పోషక విలువలు తెలియ జేయ డం జరుగుతుందన్నారు. సమావేశంలో పీర్ ఎడ్యుకేట ర్స్ ఓఆర్‌డబ్ల్యులు ట్రాంజెండర్స్ హెచ్‌ఆర్జీలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు నోట్ క్యామ్‌యాప్‌లు రద్దు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అన్నమయ్య జిల్లాలో మాత్రమే నోట్ కామ్ యాప్ చేయమని కలెక్టర్ ఆదేశాలంటూ క్రింది స్థాయి అధికారులు జిల్లాలోని అంగన్వాడి కార్యకర్తలపై ఒత్తిడి చేయడం మానుకోవాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా కో కన్వీనర్ సరోజమ్మ డిమాండ్ చేశారు. ఆ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ ను కలిసి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గత సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సరోజమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఇచ్చిన సెల్ ఫోన్లు పని చేయడం లేదు. అయినా మా సొంత సెల్ లోనే పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్, ఎఫ్ అర్ ఎస్ యాప్,మిల్క్ యాప్ ఈనాలుగు యాప్‌లు అంగన్వాడి కార్యకర్తలు సెంటర్ పని అంతా సొంత సెల్ ఫోన్‌లతోనే చేస్తున్నాము, వాటితో పాటు 14 రికార్డ్స్ రాస్తున్నామని అంగన్వాడీలకు 5జి సిమ్‌తో నూతనంగా మొబైల్స్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలు చాలా తక్కువ 11,500 వేతనం ఇస్తున్నారని. టీఏ,డీఏ లు 2017 నుండి పెండింగ్లో ఉన్న టిఏ,డిఏ లు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో 42 రోజులు సుదీర్ఘమైన పోరాటం చేసిన అంగన్వాడీలకు సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పనులు చేయించుకుంటున్నారని, శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్వాడీ వర్కర్స్, అంగన్వాడీ హెల్పర్స్, మినీ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల జీతంతో పాటు భీమా, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పింఛను వసతులు కల్పించాలని . పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. విధుల్లో చనిపోయిన వారికి ఐదు లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని వారి ఇంటిలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని ప్రతినెల 5వ తేదీన జీతాలు చెల్లించాలని. ప్రజా సాధికారత సర్వేలో నమోదు కాకుండా చూడాలని కోరారు. అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భారతి, జయలక్ష్మి వనిత పాల్గొన్నారు.

## ఆగని దందా

(మొదటి పేజీ తరువాయి) సమాచారం. సదరుఅధికారికి ఓచిరు ఉద్యోగి కొంత మొత్తాన్ని ముట్టజెప్పి తనకు కావాల్సిన కార్యాలయంలో స్థానాన్నిపదిలపరచుకొని అంతాతానై వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈఉద్యోగినెల రోజుల క్రితంజరిగిన ప్రస్తుత ఉన్నతాధికారి జన్మదినవేడుకకు ఖర్చు భరాయించినట్లు గుసగుసలు వినిపించాయి. ఎన్నికల సమయంలో ఇక్కడికి బదిలీపై వచ్చిన సదరు అధికారి అధికార పార్టీ నేతలను ప్రసన్నం చేసుకొని తనస్థానాన్ని పదిలపరచు కున్నట్లు సమాచారం. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారి హయాం నుంచి పారిశుధ్యవాహనాల డీజిల్‌పేరిట పురపాలిక నిధులను స్వాహా చేయడం కొనసాగుతూనే ఉంది. ఇక్కడిఆరోపణలపై పలువురు పౌరులు మంత్రులు నారాయణ, నారాలోకేష్ దృష్టికి తీసుకుపోవడంతో పాటు పురపాలిక శాఖ ప్రిన్సిపల్‌సెక్రటరీ, డీఎంఏ, ఆర్డీలకు కూడాఫిర్యాదుచేసినట్లు సమాచారం.

**విజిలెన్సుకు ఫిర్యాదు:** ఇదిలా ఉండగా గత ప్రభుత్వహయాంలో పురపాలికలో కొనసాగిన పనులపైఅధికార పార్టీనేతలు విజిలెన్సు శాఖ అధికారులకుఫిర్యాదు చేసినట్లు సమాచారం. అడ్డగోలుగాపనులను చేపట ్టిప్రజా ధనాన్ని అప్పటి అధికారి కొల్లగొట్టిన విధానంపై క్షేత్రస్థాయిపరిశీలన జరపాలనిఆ ఫిర్యాదులో కోరినట్లు తెలుస్తోంది.తనకు నచ్చినకాంట్రాక్టర్లకు దోచిపెట్టిన ఉదంతాలపై సమగ్రవిచారణజరిపి వాస్తవాలను నిగ్గుతేల్చాలని కోరినట్లు సమాచారం. ఫిర్యాదుల వరకు రాజకీయపార్టీలు బాధ్యతగా వ్యవహరించినప్పటికీ ప్రస్తుతంసదరు పురపాలికలో కొనసాగుతున్న పరిస్థితులపై స్థానిక ఎమ్మెల్యేచదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి దృష్టిసారించడంద్వారా ప్రజాధనాన్ని పరిరక్షించాలని పలువురుకోరుతున్నారు.

## ..యువజనోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)విరివిగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 16వ డివిజన్ కార్పొరేటర్ బి. లక్ష్మి దేవి మాట్లాడుతూ, యువతకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని కొనియాడారు. స్పిరిట్స్ కళాశాల డైరెక్టర్, రవీంద్ర మాట్లాడుతూ, స్టెప్ వారు ఈ యువజనోత్సవాలు మా కళాశాల నందు నిర్వహించడం ఆనందదాయకమని, ఇటువంటి కార్యక్ర మాలు మరెన్నో మా కళాశాల నందు నిర్వహించాలని కోరారు.ఈ యువజనోత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరైన మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్, ఎజిక్యూటివ్ డైరెక్టర్, డా.వి. బ్రహ్మయ్య, జిల్లా ఫైర్ అధికారి, ధర్మ రావు నెహ్రు యువ కేంద్రం, మనికంఠ సంయుక్తంగా మాట్లాడుతూ, యువత ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని తమలోని ప్రతిభను వెలికి తీయడానికి మంచి తరుణమని, స్వామీ వివేకానందుని ఆశయాల అడుగుజాడలలో నడిచి తమ గమ్యాన్నికి చేరుకోవడానికి మార్గం సుగమం చేసుకోవాలని కోరారు.ఈ యువజనోత్సవాలలో దాదాపు 230 మంది జిల్లా నలుమూలల నుంచి వివిధ పోటీల నందు పాల్గొనుటకు వారి పేర్లను నమోదు చేసుకున్నారు మరియు దాదాపుగా 800 మంది వీక్షకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల సిబ్బంది స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## తిరుమల తిరుపతి దేవస్థానాన్ని రాజకీయం చేయొద్దు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : హిందు సమాజం అత్యంత పవిత్ర ప్రాంతంగా భావించే తిరుమలను చంద్రబాబు రాజకీయాలకు వాడుకోవడం దుర్మార్గమని మాజీ టీటీడీ బోర్డు సభ్యులు యానాదయ్య, మాసీమ బాబులు మండిపడ్డారు. గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమల లడ్డూ వివాదంపై కడపలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు మీడియాతో మాట్లాడారు. ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నాయకుడు తిరుమల మహా ప్రసాదమైన లడ్డూపై చేసిన ఉన్మాద వ్యాఖ్యల పట్ల భక్తులు విస్తుపోతున్నారన్నారు. కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రాజకీయాల కోసం దేవదేవుడినీ వదలకపోవడం పెద్ద పాపమన్నారు. కొంతకాలంగా చంద్రబాబు మానసిక పరిస్థితి పలు సందేహాలకు తావిస్తోందన్నారు. అత్యంత సున్నితమైన అంశాన్ని కావాలనే వివాదంగా మార్చి రాజకీయంగా లబ్ది పొందాలనే భావించడం తగదన్నారు. రాష్ట్రంలోని పరిస్థితుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే తాజాగా తిరుమల ప్రసాదాన్ని వివాదం చేశారని స్పష్టమవుతోందన్నారు. ఏమాత్రం విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని, అలాంటి వ్యక్తికి ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రంగా మార్చి లబ్ది పొందాలనుకుంటే సర్వనాశనం అవుతారని హెచ్చరించారు. హిందువులకు చంద్రబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని, చంద్రబాబు చేతిలో సిబిఐ ఉంది కదా విచారణ చేయించాలని తప్పు చేసి ఉంటే శిక్షించండి లేకుంటే ముఖ్యమంత్రి పదవికి చంద్రబాబు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

## నగరపాలక సంస్థ పంపిన వరద సాయాన్ని ఎమ్మెల్యే ప్రచారానికి వాడుకోవడం సరికాదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విజయవాడ వరద బాధితులకు కడప నగర పాలక సంస్థ తనవంతుగా అంది స్తున్న తోడ్పాటును కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి తన ప్రచారానికి ఉపయోగిం చుకోడం తగదని వైసీపీ నేతలు తెలి పారు. ఈ మేరకు గురువారం కడప నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం కడప నగర పాలక సంస్థ నిధులతో వాటర్ ప్యాకెట్లు, బాటిళ్లు, బిస్కెట్లు, పాల ప్యాకెట్లు, బ్రెడ్లు తదితర నిత్యావసర వస్తువులు తరలించారన్నారు. అయితే అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా నగర పాలకసంస్థ వస్తు సామాగ్రి లారీపై ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ నేత శ్రీనివాసులురెడ్డి ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం అభ్యంతకర మన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో మేయర్, కార్పొరేటర్ల తీర్మానంతోనే ఏ సాయమైనా, ఏ నిధులైనా ఖర్చు పెట్టాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంగా మేయర్‌కు మాట మాత్రం కూడా సమాచారం ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్పొరేషన్ నిధుల నుంచి తీసుకుపోయే వాటర్ బాటిళ్లు, ఆహార ప్యాకెట్ల లారీకి వారిద్దరి ఫోటోలు వేయడం అభ్యంతకరమరన్నారు. కడప నగర పాలక సంస్థలో ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యురాలు మాత్రమేనని, శ్రీనివాసులురెడ్డికి కడప నగర పాలక సంస్థలో ఎలాంటి ప్రోటోకాల్ కాలేదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఆమె భర్తనిబంధనలకు విరుద్ధమైన కార్యక్రమాలు నిర్వహించరాదనిసూచించారు. ఈ సమావేశంలో వైసీపీ నేతలు, కార్పొరేటర్లు సీహెచ్ వినోద్‌కుమార్, యానాదయ్య, మల్లికార్జున, కిరణ్, రామలక్ష్మణ్‌రెడ్డి, పాకా సురేష్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత..ఒకరు అరెస్టు - సిఐ

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: నియోజకవర్గం చిట్వేల్ మండల పరిధిలోని చిట్వేల్ కోడూరు ప్రదాన రహదారిలోని నగిరిపాడు గొల్లపల్లి గ్రామం మలుపు వద్ద గంజాయి విక్రయిస్తున్న ముద్దాయి గంధం ప్రసాద్‌ను పట్టుకుని అతని నుండి విలువైన గంజాయి స్వాధీనం చేసుకు న్నామని రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.గురువారం చిట్వేల్ పోలీస్ స్టేషన్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అదేశాల మేరకు రాజంపేట డిఎస్పి సుధాకర్ అద్వర్యంలో గంజాయి విక్రయాలపై ఆఖస్మిక దాడులు చేపట్టామన్నారు. గంజాయితో పట్టు బడిన ముద్దాయిని గొల్లపల్లి గ్రామ నివాసిగా గుర్తించామన్నారు. గంజాయి విక్రయిస్తున్నారని రహస్యంగా అందిన సమాచారం మేరకు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి మాటువేసి వ్యూహాత్మకంగా పట్టుకున్నామన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడడం చట్టారీత్యా నేరమన్నారు.అలాంటి వారిని వదిలే ప్రసక్తే లేదు, కఠినంగా శిక్షిస్తామన్నారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారు పోలీసుల నుండి తప్పించుకోలేరన్నారు. గంజాయి పెంపకంపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.అసాంఘీక కార్యకలాపాలు నిర్మూలనకు పోలీసులకు రహస్య సమాచారం అందించి సహకరించాలని కోరారు.ముద్దాయిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు.ఈ సమావేశంలో ఎస్ఐ రఘురాం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంలో అవినీతికి చోటండదు

### వైవియూకి పట్టిన అవినీతి గ్రహం తొలగిపోతుంది

### టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసిపి ప్రభుత్వ హయాంలో వైవీయూలో ఇష్టానుసారంగా జరిగిన అక్రమ నియామకాలపై సిఐడి విచారణ జరపాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ డిమాండ్ చేశారు.గురువారం కడప నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం యోగివేమన విశ్వవిద్యాలయంలో అనుకూలమైన వ్యక్తులను వీసి రిజిస్టర్లుగా నియమించుకొని అవినీతి, అక్రమాలకు, అనైతిక కార్యక్రమాలకు విచ్చలవిడిగా పాల్పడి యూనివర్సిటీని భ్రష్టు పట్టించారన్నారు. గత ఐదు సంవత్సరాలలో యూనివర్సిటీలోని ప్రతి విభాగంలో లేని పోస్టులను కూడా సృష్టించి వైకాపా నాయకులు చేతివాటం ప్రదర్శించి అర్హులకు కాకుండా వాళ్ళ కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు. ఈ మొత్తం వ్యవహారం జగన్ బామ్మర్ది వైవియు ప్రస్తుతం బయోటెక్నాలజీ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఈసీ సురేంద్ర నాథ్ రెడ్డి కనుసన్నల్లోనే జరిగిందన్నారు.ప్రభుత్వ అధికారికంగా జరిగే ప్రొసీడింగ్స్ లో సైతం కడప ఎంపీ అవినాష్ రెడ్డి, అప్పటి ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి లెటర్స్ ను కోడ్ చేస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజెస్, పీస్ మిల్ కింద పోస్ట్ కు 3 నుండి 15 లక్షల చొప్పున వసూలు చేసి వైసీపీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు కోట్లు దుండుకున్నారన్నారు. దొంగదారిలో ఉద్యోగాలు సంపాదించుకొని యూనివర్సిటీలో పనిచేయకుండా వైసిపి నాయకులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారిని ఉపేక్షించేది లేదని ప్రక్షాళన జరిపి వీలైనంత త్వరగా వారి స్థానంలో అర్హులైన అభ్యర్థులను యూనివర్సిటీ గైడ్లైన్స్ రోస్టర్ పద్ధతిలో నియామకాలు జరిగి నిరుద్యోగులకు న్యాయం తెలుగుదేశం ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత సింహ, అమృత్, అక్షయ్ కుమార్ రెడ్డి, ఫరీద్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధమైన చదువులతో ప్రపంచంలో అవకాశాలు : ఉప కులపతి కె. కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : ప్రపంచ స్థాయిలో మెరవాలంటే ప్రణాళిక బద్ధంగా చదవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. "యూఎస్ఏ, కెనడా యు.కె , ఆస్ట్రేలియా దేశాలలో ఉన్నత చదువులు, ప్లేస్‌మెంట్ అవకాశాల"పై అవగాహన కార్యక్రమం గురువారం మధ్యాహ్నం వైవియూలోని సేనేట్ హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజం మీకోసం ఎదురు చూస్తోందని విద్యార్థి దశలో సంపూర్ణ జ్ఞానాన్ని సమపార్జించుకోవాలన్నారు. ఆంగ్లంలో సంభాషించే వారిని, చదువుతున్న కోర్సులో మార్కుల పరంగా ప్రతిభ చూపిన వారికి విదేశాల్లో విద్య ఉద్యోగ అవకాశాలుంటాయన్నారు. చికాగో ఆర్ డి ఎల్ టెక్నాలజీ సీఈవో, వ్యవస్థాపకులు కె.రామారావు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు పై చదువులకు, పీజీ విద్యార్థుల పరిశోధనలకు, ఉద్యోగ అవకాశాల కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఆర్డీఎల్ టెక్నాలజీ సంస్థ ఉచితంగా సహాయపడుతుందన్నారు. విదేశాలలో టాప్-100 విశ్వవిద్యాలయాల్లో సీటు పొందే విధానము, అందుకు గల అర్హతలు, పాస్పోర్ట్ పొందే విధానము గురించి అవగాహన కల్పించారు. అక్కడ కోర్స్ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు పొందేలా సహకారం అందిస్తామన్నారు. ఆయా దేశాలలో చదువుతోపాటు పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకుంటూ కోర్సు పూర్తి చేసుకొని అద్భుత అవకాశం ఉందన్నారు. అయితే ఐదేళ్ల మంచి స్థానంలో ఉండాలనుకునే పట్టుదలగల విద్యార్థులలో వందమందికి తమ సంస్థ అవకాశం కల్పిస్తుందన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు గురించి ఆందోళన అక్కర్లేదని వివరించారు. అమెరికాలో దశాబ్దిన్నర కాలంగా పనిచేస్తున్న భాస్కర్ రెడ్డి ఐటీ జాబ్స్ గురించి చారు. ఆర్డీఎల్ టెక్నాలజీ సంస్థ భారతదేశ ప్రతినిధి నిరంజన్ వివిధ దేశాలలో చదువులు- ఉద్యోగ అవకాశాలపై విశ్లేషించారు. విద్యార్థుల సందేహాల నివృత్తి చేశారు. కడప యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ హితేంద్రనాథ్ యూనియన్ బ్యాంకు విద్యార్థులకు అందించే ఆర్థిక చేయూత గురించి వివరించారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఎల్వి రెడ్డి అధ్యక్షత వహించగా, సైకాలజీ సహాయ ఆచార్యులు డాక్టర్ వీ లాజర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం

### టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి

విశాలాంధ్ర -వేముల :యురేనియం టెయిలింగ్ పాండ్ నిర్వహణ లోపంతో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి అన్నారు. గత సోమవారం యురేనియం కర్మాగారం నుంచి వ్యర్థాలను టెయిలింగ్ పాండ్ కు తరలించే పైప్ లైన్ లీకేజ్ అయిన విషయం తెలిసిందే.అయితే రైతు పొలంలో ఉన్న కెమికల్ వ్యర్టాలను తొలగించేందుకు గత మూడు రోజులుగా ప్రయత్నం చేస్తున్న యురేనియం అధికారులను స్థానిక ప్రజలు అడ్డుకుంటున్నారు. అయితే కెమికల్ వ్యర్థాలు వెళ్లిన పొలాల రైతులకు నష్టపరిహారం చెల్లించేంతవరకు వ్యర్థాలను తొలగించేందుకు కేకే కొట్టాల ప్రజలు అడ్డుపడడం జరుగుతుంది. రైతుల పొలంలోని కెమికల్ వ్యర్థాలను గురువారం ఎలాగైనా రెవిన్యూ పోలీసుల సహకారంతో వ్యర్థాలను తొలగించాలని చూస్తున్నారని సమాచారం తెలుసుకున్న కేకే కొట్టాల గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడి వచ్చి ఈ విషయాన్ని యురేనియం బాధిత ప్రజలకు తరపున పోరాడుతున్న మబ్బు చింతలపల్లి మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఈ విషయాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డికీ తెలపగా ఆయన తన సోదరుడు శేషారెడ్డి తో కలిసి హుటాహుటిన పైప్ లైన్ లీకేజ్ ప్రాంతానికి చేరుకున్నారు.అయితే పార్థసారధి రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి వచ్చారని తెలుసుకున్న యురేనియం అధికారులు సంఘటనా స్థలానికి ఎవరు రాకపోవడంతో సాయంత్రం 6 గంటల వరకు వేచి చూసిన ప్రజలు నాయకులు అక్కడి నుంచి వెనుతిరిగారు. ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి ప్రజలతో కలిసి మాట్లాడుతూ టెయిలింగ్ పాండ్ నిర్మాణమే పెద్ద తప్పిదమని కానీ దాన్ని నిర్వహణ చాలా సున్నితంగా చూడాల్సిన యురేనియం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కేకే కొట్టాల ప్రజల నెత్తిన ఒక పిడుగు ను వేస్తున్నారని ఆ టెయిలింగ్ పాండ్ నుంచి వస్తున్న దుమ్ము ధూళితో కొట్టాల ప్రజలు చర్మ శ్వాస సంబందిత వ్యాధులతో బాధపడుతున్నారని టెయిలింగ్ పాండ్ వల్ల వ్యవసాయ బోర్లలో నీరు కలుషితం కావడంతోనే కొట్టాల ప్రాంతమంతా బీడు ప్రాంతంగా మారిందని అన్నారు. టేయిలింగ్ పాండ్ కు వ్యర్థాలను తరించే పైపులు సైతం నిత్యం లీకేజీ కావడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని తక్షణం పైపు లీకేజీ వల్ల కెమికల్ బురద వెళ్లిన వ్యవసాయ పొలాలను యురేనియం అధికారులు స్వాధీనం చేసుకొని ఆ రైతులకు న్యాయం చేయాలని అలాకాకుండా బలవంతంగా ఎటువంటి చర్యలు చేపట్టిన రైతులుగా అన్యాయం చేసిన దాని పరిణామాలు త్రీవంగా ఉంటాయని యురేనియం అధికారులను హెచ్చరించారు.



## ఝరికోన ప్రాజెక్టు వాటర్ సప్లయ్ కార్మికులకు
# పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి :సాంబశివ

**విశాలాంధ్ర-మదనపల్లె:** పీలేరు నియోజకవర్గంలోని కెవి పల్లి మండలంలో ఉన్న ఝరికోన ప్రాజెక్టు వాటర్ సప్లయ్ కార్మికులకు పెండింగ్లో 11నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని,కనీస వేతనం 21వేలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో కూడా కార్మికులు ప్రజలకు నీటి సరఫరా చేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. 40 మంది కార్మికులకు జీతాలు, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం సిగ్గు చేటన్నారు. కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలన్నారు. కార్మికుల పక్షాన నిలబడి న్యాయం చేసే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాలను చేపడతామన్నారు. 11 నెలలుగా వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గోల్డెన్ వ్యాలీ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్లో అతిథి ఉపన్యాసం

**విశాలాంధ్ర-మదనపల్లె :** విదేశీ విద్యా అవకాశాలపై అవగాహన కార్యక్రమం, ఐవివై ఓవర్సీస్ అధినేత జి.నానాజీ,హరేష్,మురళీ విద్యార్థులనుద్దేశించి విదేశాల్లో విద్యను అభ్యసించే మార్గాన్ని గురించి,విద్యార్థులు ఎలా ఎదుగుతారు.విదేశాల్లో విద్య మార్గం గురించి, ఎం ఈ టీ స్టాండ్ ఫోర్డ్, ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయాల వంటి అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల నుండి గ్రాడ్యుయేషన్ పొందిన తర్వాత విద్యార్థులు కెరీర్ను ఎలా నిర్మించుకోవాలనే దాని గురించి విద్యార్థులను ఉద్దేశించి, ఈ అతిథి ఉపన్యాస సెషన్లో వారు, ఐఈఎల్ఎస్, అండ్జిఆర్ఇ జిఎం ఏటి, కోసం ఎలా సిద్ధం చేయాలనే దానిపై ఉద్ఘాటించారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు ప్రభుత్వ సహాయకుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ వ్యాలీ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.మధుసూధన్ నాయక్, మోడల్ స్కూల్ డైరెక్టర్ ఎన్ పి,గోల్డెన్ వ్యాలీ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ డైరెక్టర్ .రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

**విశాలాంధ్ర-రైల్వేకోడూరు:** మండలం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ వై నరసింహమూర్తి అద్వర్యంలో స్వచ్ఛ తాహీ సేవా కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, చెత్త చెదారం ఎరివేసి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తే కళాశాల ప్రాంగణం అంతా పరిశుభ్రంగా ఉంటుందన్నారు.కళాశాల నుండి విద్యానగర్ వరకు విద్యార్దులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ అధ్యాపక బృందంతో, విద్యార్థిని విద్యార్థులతో స్వచ్ఛ తాహీ సేవా కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రాజు, రాజేశ్వరి, వెంకటసుబ్బమ్మ, రంగనాయకులు, లక్ష్మిదేవి, పుల్లంరాజు, కృష్ణయ్య, మస్తాన్ సాహెబ్, నరేంద్ర,లత, అధ్యాపకేతర సిబ్బంది హరి, బిబి అమీన్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## సబ్ కలెక్టర్కు ఆర్జీల వెల్లువ..

**విశాలాంధ్ర-నందలూరు :** మండలంలో సబ్ కలెక్టర్ పర్యటన సందర్భంగా నవంబర్ 2021లో వచ్చిన వరదలకు నష్టపోయిన ప్రజల నుండి అర్జీలు తీసుకున్న సబ్ కలెక్టర్ వైఖొమ్ నైదియా దేవి. ప్రజలు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. తాము చాలా నష్టపోయామని తమకు పరిహారం ఇచ్చింది కొంచం అని ఆమె ముందు వాపోయారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలం లో ఏర్పాటు చేసిన అని గ్రామాలలో ప్రజలు అర్జీలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరికీ తగిన న్యాయం జరుగుతుందని సబ్ కలెక్టర్ ప్రజలకు తెలియజేశారు. ఇది వరకు నష్టపరిహారం అందిన వారికి తిరిగి ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి :శంకర్నాయక్

**విశాలాంధ్ర- పీలేరు :** క్షేత్రస్థాయిలో గిరిజనుల సంక్షేమం అభివృద్ధికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు ఒడిత్యా శంకర్ నాయక్ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఆయన పీలేరు మండలంలో పర్యటిస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల్లో దామాషా ప్రకారం అర్హులైన గిరిజనులందరూ లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి పథకంలోనూ గిరిజనులకు ఆరు శాతం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, స్మశాన వాటికలకు స్థలం కేటాయింపు జరగాలని సూచించారు. అలాగే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గిరిజనులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజనులందరికీ ప్రభుత్వ గృహాలు మంజూరయ్యేలా సంబంధిత శాఖ అధికారులు ప్రయత్నం చేయాలని సూచించారు. అదేవిదంగా పీలేరులోని గిరిజన గురుకుల పాఠశాలలను కూడ ఆయన సందర్శించి

తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి తేజస్విని, డిటిఓ సూపరింటెండెంట్ సురేష్, పీలేరు మండల తహశీల్దారు భీమేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దారు సుబ్రహ్మ ణ్యం, ఆర్ఐ చాణిక్య, గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు, ఎస్సై బాలకృష్ణ, ఎంఈఓ పద్మావతి, ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ సతీష్, ఐసిడిఎస్ సిడిపిఓ రాజమ్మ, తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్ర శేఖర్ నాయక్, అగ్రికల్చ రల్ ఏవో రమాదేవి, ఉపాధి హామీ ఏపీఓ మహేష్, వెలుగు ఏపిఎం లక్ష్మణ్ రెడ్డి, ఆర్టీసీ సీఐ సుబ్బమ్మ, ఏడీసీ నరసింహారెడ్డి, ఇరిగేషన్ ఏఈ యతిరాజులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజ నాయక్, పాల్గొన్నారు.

# బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని గంపల గంగరాజుకు అప్పగించాలి

## - ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం నేతలు డిమాండ్

**విశాలాంధ్ర-మదనపల్లె :** ఉమ్మడి చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలంలోని ప్రముఖ శక్తిక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానం చైర్మన్ పదవిని గంపల గంగరాజుకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్రకోర్ కమిటీ సభ్యులు నాగినేని గోవిందు,అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనపల్లి లక్ష్మన్న,జిల్లా కార్యదర్శి చెన్నమ్ వెంకటరమణలు మాట్లాడుతూ వాల్మీకి బోయల అభివృద్ధి కోసం,ఎస్టీ పునరుద్ధరణ కోసం నిరంతరం నిస్వార్థంగా కృషి చేస్తున్న వ్యక్తి గంపల గంగరాజు అని పేర్కొన్నారు.బోయకొండ ఆలయ చైర్మన్ పదవికి గంపల గంగరాజు అన్నివిధాలుగా అర్హుడని వెల్లడించారు.ఇది వరకు పుంగనూరు నుండి బోయకొండ గంగమ్మ దేవస్థానం వరకు పాదయాత్ర చెయ్యడం జరిగిందని గుర్తు చేశారు.బోయల ఆరాధ్యదైవమైన బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని గంపల గంగరాజుకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో వాల్మీకి బోయలంతా ఏకమై బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని గంపల గంగరాజుకే వచ్చే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొళ్ళబైలు గ్రామ గౌరవ అధ్యక్షులు కొత్తూరు చిన్న రెడ్డెప్ప,గ్రామ అధ్యక్షులు మేకల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాంట్రిక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ను స్థాపించిన మిట్స్

**విశాలాంధ్ర-మదనపల్లె:** మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు బి.టెక్ నాల్గవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) చదువుతున్న రోహిత్ రెడ్డి దేశాయ్ మిట్స్ స్టార్టప్ సెల్ కింద గ్యాంట్రిక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అని కంపెనీ ని కళాశాల నందు స్థాపించడం జరిగింది. ఈ కంపెనీ ద్వారా వ్యాపారం నిర్వహించడంతోపాటు అప్లికేషన్లను అభివృద్ధి చేయడం మరియు వెబ్సైట్లు తయారుచేయడం ప్రారంభించింది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇందులో భాగంగా కళాశాల లోని విద్యార్థులకు మరియు అధ్యాపకుల ప్రయోజనం కోసం స్టూడెంట్ మిత్ర యాప్ని విడుదల చేసింది అని ఆయన అన్నారు. గురువారం రోజున కలశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్. సి. యువరాజ్ యాప్ను ప్రారంభించి అందరికి పరిచయం చేశారు. ఇందుకు దోహద పడిన అధ్యాపకులకు మరియు విద్యార్థి రోహిత్ రెడ్డి దేశాయ్ కు ఎన్ఐఆర్ఎఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. అరుల్ కుమార్, స్టార్టప్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ కోఆర్డినేటర్ అజిత్ జి. జోషి, విద్యార్థి పోతన్ రామ కు కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అభినందనలు తెలియజేసారు.

## స్వచ్ఛ గ్రామాల నిర్వహణే లక్ష్యం..ఎంపిడిఓ శ్రీనువాసులు

**విశాలాంధ్ర-గాలివీడు:** స్వచ్ఛ గ్రామాల నిర్వహణే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపిడిఓ శ్రీనువాసులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మెరుగైన పారిశుద్ధ్య నిర్వాహణతో స్వచ్ఛ గ్రామాలు రూపుదిద్దుకుంటాయని చెప్పిన మహాత్ముడి మాటలే స్ఫూర్తిగా ముందుకు సాగాలన్నారు. అంతేగాక గ్రామాల్లో మురుగునీటి కాలువల శుభ్రత,ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలు,బహిరంగ మాలమూత్ర విసర్జన పైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులపై సమగ్ర విచారణ చేపట్టండి

**విశాలాంధ్ర- పీలేరు :** ఉపాధిహామీ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ పేర్కొన్నారు. మాల మహానాడు కమిటి ఆధ్వర్యంలో పీలేరు మండలం కావలి పల్లి పంచాయతీ నందు గత 5 సంవత్సరాలలో 2019నుండి 2024 వరకు ప్రభుత్వ పక్కా ఇండ్లపై మరియు ఉపాధిహామీ పనులపై సమగ్ర వివరణ కోరుటకు పీలేరు మండల అభిరుద్ది అధికారి ఉపేందర్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సూపర్నెంట్ సతీష్ కు వినతిపత్రం సమర్పించమని తెలిపారు.ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల, మాట్లాడుతూ గత 5సంవత్సరాల కాలంలో పీలేరు మండలం కావలి పల్లి పంచాయతీ నందు 2019 నుండి 2024 వరకు ప్రభుత్వంలో ఎన్ని పక్కా ఇల్లు మంజూరు చేశారు ఎంత మంది లబ్ధిదారులకు మంజూరు చేశారు. ఈనాటి వరకు ఎన్ని ఇల్లు సంపూర్ణ నిర్మాణాలు జరిగినవి ఆ సంపూర్ణ నిర్మాణాలు ఎన్ని ఉన్నాయి మరియు ఉపాధిహమిలో ఎన్ని పనులు ఏయే గ్రామంలో ఎంతమంది కూలీలకు ఉపాధి కల్పించారు సంవత్సరంలో ఎన్ని పని రోజులుగా కేటాయిస్తారు ఇప్పటివరకు ఉపాధి హామీలో ఆయా గ్రామాలలో ఎ పనులకు ఎంత ఖర్చు చేశారు అందులో ఎస్సీ/ఎస్టీ గ్రామాలలో జాబ్ కార్డ్స్ ఉన్నవారికి ఉపాధి హామీలో ఎన్ని పనులు కేటాయించారని కోరామని తెలిపారు.

## నాటుసారా బట్టీలపై యస్ ఐ.బాలక్రిష్ణ మెరుపుదాడులు

**విశాలాంధ్ర- పీలేరు :** గూడరేవుపల్లిలోని రామా నాయాక్ తాండ పరిసరాల్లో నాటు సారా భట్టిలపై మెరుపు దాడులు చేసిన పీలేరు ఎస్ ఐ బాలకృష్ణ పోలీసులు రాబడిన సమాచారం మేరకు గురు వారం ఉదయం రామా నాయక్ తాండ సమీపంలో ఎస్ ఐ బాలక్రిష్ణ తమ సిబ్బందితోవెళ్లి,భట్టిలను ధ్వంసం చేసి 20 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు చూసి నాటు సారా తయారు చేస్తున్న వారు పారి పోగా వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు..ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే,పీలేరు పట్టణ, గ్రామ పరిసరాల్లో అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడి, నాటు సారా అమ్మడం కానీ తయారు చేయడం కానీ, గ్యాంబ్లింగ్ అడడం, మత్తు పదార్థాలు విక్రయించడం తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు.

## ఆదిత్యాలో స్మార్ట్ ఇండియా హక్కథన్ 2024 ప్రారంభం

**విశాలాంధ్ర-మదనపల్లె:** మదనపల్లి సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ సహకారంతో స్మార్ట్ ఇండియా హక్కథన్ 2024 విద్యార్థుల కోసం ఇంటర్నల్ హక్కథన్ గురువారం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో విద్యా ,వ్యవసాయం మరియు ఇంధనం, రవాణా గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్. డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి మాట్లాడుతూ మంచి విద్యను అభ్యసించడం వలన సమాజంలో గుర్తించబడి భవిష్యత్తులో మరింత ముందుకు పోతారని, అలాగే మన దేశం యొక్క ముఖ్య వృత్తి వ్యవసాయమని మరియు ఇంధనం రమణ గురించి స్మార్ట్ ఇండియా హక్కథన్ ప్రాముఖ్యత గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె సతీష్ బాబు, ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్. ఆర్. ఎం. డి. షఫీ , మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, “150” మంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సచివాలయాల ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ ప్రారంభం

**విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ :** కడప నగర పాలక సంస్థ లో గురువారం సచివాలయాల ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమం కడప కమిషనర్ వై. ఓ. నందన్ ఆధ్వర్యంలో కడప జిల్లా అర్బన్ సచివాల యాల ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమం కడప నగరపాలక సంస్థ మీటింగ్ హాల్‌లో జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ, పరస్పర వేకెన్సీ బదిలీల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కడప అర్బన్ కమిషనర్లు హాజరై, సచివాలయ హెూదాల ప్రకారం కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరపాలక సిబ్బంది సపోర్టింగ్ స్టాఫ్ సహాయంతో వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టామన్నారు. మోనిటరింగ్ వెరిఫికేషన్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. కౌన్సిలింగ్ ఆఫీసర్లు కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సమన్వయ కమిటీల నియామకం

### తూర్పుగోదావరి జిల్లాకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

**విశాలాంధ్ర- పులివెందుల:** ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరుగునున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సమన్వయ, పర్యవేక్షణ కమిటీలను నియమించింది. ఆ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లాకు పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, ఈయనతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాకు వేపాడ చిరంజీవి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌లను నియమించారు. రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే సీఎమ్ చంద్ర బాబు అన్నిటా విజయం సాధించారన్నారు. సీఎం చంద్రబాబు తనను పశ్చిమ గోదా వరి ఎమ్మెల్సీ ఎన్నికలలో పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా నియమించిన నేపద్యంలో టీడీపీ అభ్యర్థుల తరుపున విజ యానికి కృషి చేస్తానన్నారు. గెలుపే ధ్యేయంగా అందరినీ కలుపుకుని అంకితభావంతో విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

## రిమ్స్‌లో ఎంబిబిఎస్ ఫలితాలు విడుదల

**విశాలాంధ్ర -కడప :** కడప నగర శివారులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో 2023-24 సంవత్సరానికి గాను ఫస్ట్ ఇయర్ ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులకు ఇటీవల పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు డిస్టింక్షన్ సాధించారు. 68 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ లో, 97 మంది విద్యార్థులు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.

**నూతన వైద్య విద్యార్థుల అడ్మిషన్లు:** ప్రభుత్వ వైద్య కళాశాల కడపలో 2024-25 సంవత్సరానికి గాను వైద్య విద్య అభ్యసించేందుకు నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ర్యాంకులు వచ్చిన, కడప రిమ్స్ ను కౌన్సిలింగ్ లో ఎంచుకున్న 139 మంది విద్యార్థులు గురువారం కు అడ్మిషన్లు పూర్తి చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన కోట 139 మందితో ముగిసింది. జాతీయస్థాయిలో కేటాయించిన 26 సీట్ల భర్తీ శుక్రవారం నుంచి అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించ నున్నారు. అలాగే వివిధ కేటగిరీలకు కేటాయించిన పది సీట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావాల్సి ఉంది. దీంతో కడప ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్) కు కేటాయించిన 175 సీట్లలో 139 సీట్ల భర్తీ ప్రక్రియ ముగిసింది. మిగతా 36 సీట్లు త్వరలో భర్తీ చేయనున్నారు. ఫస్ట్‌ఇయర్ ఎంబీబీఎస్ ఫలితాలు మెరుగ్గా రావడంతో కడప లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు చేరేందుకు ఉత్సాహపడుతున్నారని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన బోధన వైద్య అధ్యాపకులకు వైద్య సిబ్బందికి, పరిపాలన సిబ్బందికి కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అడిషనల్ డిఎంఇ డాక్టర్ ఏ. సురేఖ ప్రత్యేకంగా అభినందించారు.

# వైవియు అక్రమ నియామకాలపై విచారణ చేపట్టాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**విశాలాంధ్ర-కడప రూరల్ :** యోగి వేమన విశ్వవిద్యా లయం ను వైసిపి కేంద్రంగా మార్చుకొని అక్రమ నియామకాలు చేపట్టారని అక్రమ నియామకాలపై సిబిఐ విచారణ చేపట్టి అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ 2019 నుండి 2024 మధ్య 191 నాన్ టీచింగ్ ఉద్యోగాలు అక్రమంగా నియమిం చారన్నారు. ఈ అక్రమ నియామకా ల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బావమరిది ఈసీ సురేష్ నాథ్ రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వీరితో పాటు విసిలుగా పని చేసిన ఎమ్.రామకృష్ణారెడ్డి, ఎమ్. సూర్య కళావతి,చింత సుధాకర్, రిజిస్ట్రార్‌లుగా పనిచేసిన జి గులాం తారీక్, డి.విజయరామ ప్రసాద్, వైపి వెంకట సుబ్బయ్య, లు ఒక్కొక్కరి నుండి మూడు నుండి ఏడు లక్షలు దాకా వసూలు చేసి ఇష్టం వచ్చినట్లు ఇష్టం వచ్చినవారికి వైసీపీ కార్య కర్తలకు నాయకులకు అమ్ముకున్నారని తీవ్రంగా ఆరోపిం చారు. వీరందరిపై సిబిఐ విచారణ చేపట్టి క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని అందుకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. ఔట్సోర్సింగ్ విధానంలో ప్రైవేటు ఏజెన్సీలు రద్దు చేసి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ ఔట్సో ర్సింగ్ సర్వీస్ సంస్థను ఏర్పాటు చేసే దేని ద్వారా ఔట్సో ర్సింగ్ నియా మకాలు చేపట్టాలని ప్రభు త్వ ఉత్తర్వులు ఇచ్చిన ప్పటికీ వాటిని లెక్క చేయ కుండా అక్రమం గా నియామకా లు చేపట్టారు. వీటిలో కూడా రిజర్వేషన్ నిబంధనలు పాటించ కుండా ఉద్యోగాలు అమ్ముకున్నారు. పీస్ మీల్ 5 ఉద్యోగా లకు ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా అమ్ముకు న్నారన్నారు. డైలీ వేస్ వర్కర్స్ పేరుతో 53, కాంట్రాక్టు పద్ధతిలో 57 ఉద్యోగాలు ప్రభుత్వం అనుమతి లేకపోయినా ప్రభుత్వ నిబంధనలు రిజర్వేషన్ నిబంధనలు పాటించ కుండా అక్రమంగా నియామకలు చేపట్టి వీరికి విశ్వ విద్యాలయ సొంత నిధులతో సంవత్సరానికి రెండు కోట్ల 50 లక్షలు జీతాలు చెల్లిస్తూ ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేస్తున్నారన్నారు. వైవియు నో వైసీపీ కేంద్రంగా మార్చుకొని అవినీతి అక్రమా లకు ఇష్టమొచ్చినట్లు పాల్గొంటారని అవినీతి అక్రమాలు అక్రమ నియామకాలపై సిబిఐ విచారణ చేపట్టి అక్రమా ర్కులపై క్రిమినల్ కేసు నమోదు చేసే శిక్షించాలన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సిపిఐ నాయకులు గంగా సురేష్ లు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :** స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దర్ లక్ష్మీ ప్రసన్న మరియు శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి లు పేర్కొన్నారు.గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు పంచాయతీ,రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నుండి ర్యాలీని ప్రారంభించి ఎమ్మార్వో కార్యాలయం మీదుగా వై జంక్షన్లో మానవహారాన్ని నిర్వహించి స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. గ్రామాలలో మురుగునీటి కాలువల శుభ్రత ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాల పైన బహిరంగ మలమూత్ర విసర్జన పైన అవగాహన కల్పించాలని అన్నారు.పరిసర ప్రాంతాలలో శ్రమదానాలు కూడా నిర్వ హించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరచి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వచ్ఛ ప్రతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, డిటి రాఘవేంద్రరావు, పంచాయతీ సెక్రెటరీ,ఎం సుదర్శన్ రెడ్డి మరియు కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ వెంకటకృష్ణారెడ్డి,కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి నేతల్లో ఉప్పొంగిన ఉత్సాహం

### అట్టహాసంగా వంద రోజుల పాలనపై సంబరాలు

**విశాలాంధ్ర -రాజంపేట:** టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో వంద రోజుల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట టిడిపి నేతల్లో ఉప్పొంగిన ఉత్సాహం ఊరక లేసింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. ముందుగా టిడిపి నేతలు సుగవాసికి జూనియర్ కళాశాల వద్ద బాణసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి నేతలుతో కలిసి సుగువాసి కార్యాలయం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అనంతరం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న 100 రోజుల పాలనకు గుర్తుగా భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సవాల మధ్య పార్టీ ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగం గానే నియోజకవర్గంలో ఉన్నటువంటి టిడిపి నేతలు భారీ సంఖ్యలో పాల్గొని సుగవాసికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే నాయకుడే చంద్రబాబు అన్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో గీతాంజలి విద్యా సంస్థ లు అధినేత ఎస్వీ రమణ, డాక్టర్ సుధాకర్, నాగినేని నాగేశ్వ రరావు నాయుడు, మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరస య్య నాయుడు, రవినాయుడు, నరసింహ పాల్గొన్నారు.

## గుర్రాల హరికృష్ణ రాయల్ ఎన్నిక

**విశాలాంధ్ర- బద్వేలు/ అట్లూరు :** ఎపి వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా గుర్రాల హరికృష్ణ రాయల్ ను ఎన్నుకున్నట్లుగుజ్జుల ఈశ్వ రయ్య తెలిపారు. ఈ నెల 17. వతేది అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం అధ్యక్షతన సమావేశం జరిగిందిఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ గుర్రాల హరికృష్ణ రాయల్ గతంలో కడప జిల్లా బద్వేల్ రెవిన్యూ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గానూ పనిచేసిన అనుభవం కలదని ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో మరింతగా పనిచేసేందుకు అసోసియేషన్ తరపున విఆర్ఎ లకు అండగా నిలబడి పని చేయాలని ఆయన కోరారు. రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏలు ఒకవైపు ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తూనే మరోవైపు పేద ప్రజలకు నిరాశ్రయులకు సేవలు అందించడం గొప్ప విషయం అని ఆయన కొనియాడారు. . ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య. రాష్ట్ర కార్యదర్శి కోడూరు పుల్లయ్య. రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల నాగ సుబ్బయ్య యాదవ్. షేక్ .బాషా. బాణాల శ్రీనివాసులు. గుర్రాల హరికృష్ణ రాయల్. లక్ష్మీ నరసయ్య. రమాదేవి. సుబ్బమ్మ పాల్గొన్నారు.

## ఐఐటీ పరీక్ష ఫలితాలలో శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం

**విశాలాంధ్ర-సిద్దవటం :** స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాల లో అపెక్స్-హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐఐటి పరీక్ష ఫలితాలలో శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని పాఠశాల ఏవో లక్ష్మణ స్వామి తెలియజేశారు. ఈనెల 13వ తేదీ జరిగిన ఐఐటి పరీక్ష నందు 2వ, తరగతి నుండి 8వ, తరగతి వరకు 157 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థుల వివరాలు వరుసగా సి.యతీశ్వర్, జి. ప్రదీప్,బి. గగన శ్రీ, టి. రితీష్ యాదవ్, ఎన్. గంగా అమృత, ఏ.శ్రీజిత, టి.బిందు యాదవ్, మరియు ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులు ఎస్.అలియానూర్ ఎన్.వీ కీర్తి, ఓ. నిఖిలేష్ ఈ. ప్రవీణ, పి. నాగ సంతోష్, ఎం. సాయి సుచరిత, ఎస్. సబిహ, జి. ప్రవీణ్ ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బాలు వెంకటసుబ్బయ్య అభినందిం చారు. విద్యార్థులను ఈ స్థాయికి తీసు కువెళ్లిన అధ్యాపక బృందానికి, సహక రించిన మా పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రు

లకు అభినందనలు తెలియజేశారు.